ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
ఆదివారం | 17 , మార్చి 2024 | పేజీలు : 07

## వల్నరబిలిటీ మ్యాపింగ్ రూపొందించాలి



**ప్రజాపక్షం/నల్లగొండః** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సెక్టోరల్ అధికారులు తక్షణమే వారికి కేటాయించిన సెక్టర్ కు సంబంధించిన వల్నరబిలిటీ మ్యాపింగ్ ను రూపొందించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో సెక్టోరల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సెక్టోటల అధికారులు వారి సెక్టార్ కు కేటాయించిన పోలీసు అధికారులతో కలిసి సంయుక్తంగా వారి సెక్టార్ ను సందర్శించి మంగళవారం లోపు వల్నరబిలిటీ మ్యాపింగ్ పంపించాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛ వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడంలో సెక్టోరల్ అధికారులు కృషి చేయాలని అన్నారు. ఇందుకు వారు సమర్పించే వల్నరబులిటీ మ్యాపింగ్ అత్యంత ముఖ్యమన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రాములు నాయక్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ,ఆర్డీవోలు హాజరయ్యారు.

# అభివృద్ధి పనులపై మంత్రి ఉత్తమ్ సమావేశం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హైదరాబాద్‌లోని సచివాలయంలో హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, రాజకీయ పరిస్థితులపై నియోకవర్గాల పిసిసి సభ్యులు, బ్లాక్,మండల, పట్టణ అధ్యక్షులు,ఎంపిపిలు, జడ్పిటిసీలు, అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రూ.6కోట్ల 24 లక్షలతో హుజూర్‌నగర్, కోదాడ ఏరియా ఆసుపత్రుల్లో సిటి స్కానింగ్ మిషన్లు మంజూరు, హుజూర్‌నగర్ ఏరియాల ఆసుపత్రిలో నూతన వైద్య పరికరాలకు రూ.25లక్షలు,రూ.37కోట్లతో ఐటిఐ కళాశాల మంజూరు చేసినట్లు తెలిపారు. నిర్మాణం కోసం 5 నుండి 10 ఎకరాల భూమి అవసరమని రెవిన్యూ అధికారులు అనువైన స్థలం కోసం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. హుజూర్‌నగర్, కోదాడలో రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరుకు కృషి చేస్తున్నామని, ఒక్కొక్క స్కూల్ నిర్మాణానికి 20 ఎకరాల స్థలం అవసరమన్నారు.స్థల సేకరణ జరుగు తుందన్నారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో కొత్తగా ఏర్పాటైన మండలాలకు సొంత పరిపాలన భవనాలను మంజూరుకు కృషి చేస్తున్నా న్నారు. రెండు నియోజకవర్గాల్లో వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు ఎస్‌డిఎఫ్, డిఎంఎఫ్‌టి 15వ ఆర్థిక సంఘం నిధులతో మంజూరైన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు.ఆర్అండ్‌బి, పంచాయతీ రాజ్,డిఎంఎఫ్‌టి, ఎంఎన్ఆర్ ఈజీఎస్,ఎస్‌డిఎఫ్ నిధులతో మంజూరైన రోడ్లు, బ్రిడ్జిలు,పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పనులను తక్షణమే పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చెరువులలో పూడికతీత పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అవసరం ఉన్న చోట చెక్ డ్యాంల నిర్మాణానికి ప్రతిపాదనలు చేస్తున్నట్లు తెలిపారు.పులిచింతల బ్యాక్ వాటర్ తగ్గితే అందుకు అనుగుణంగా పైపులైన్లు లోపలికి తీసుకెళ్లి పూర్తిస్థాయితో సాగు,తాగునీటిని వినియోగంలోకి తేవాలన్నారు.

# అడిగెవారెవరూ...? ఆయుష్ వైద్యుడు... ఇంగ్లీషు మందులు

### ఆలేరు సిహెచ్‌సిలో నిత్య కృత్యం

**ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి ప్రతినిధి:** భారతదేశంలో ప్రాచీన వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఉంది. అందుకు అనుగుణంగా ఆయుర్వేద వైద్యం కొరకు ఆయుష్ ద్వారా ప్రభుత్వం రోగులకు సేవలను అందిస్తోంటే అందుకు భిన్నంగా కొందరు ఆయుష్ వైద్యులు ఇంగ్లీషు మందులను ప్రోత్సహిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించడానికి తెలంగాణ ప్రభుత్వం ఆయుష్‌లో ఉన్న చికిత్స పద్ధతులు, వాటి విలువలు, ఉపయోగాలను ప్రజలు వినియోగించుకునేలా ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తే ఆలేరు ఆయుష్ డాక్టర్ మాత్రం రోగులకు ఇంగ్లీషు మందులను రాసి ఇస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు కమ్యూనిటీ ఆసుపత్రిలో ఉన్న ఆయుష్ విభాగంలో ముగ్గురు ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. వారిలో ఒకరు మెడికల్ ఆఫీసర్ కాగా ఒకరు కంపౌండర్ మరొకరు అటెండర్‌గా పని చేస్తున్నారు. ఆయుష్ ద్వారా రోగులకు చికిత్స అందించేందుకు అవసరమైన మందులను మెడికల్ ఆఫీసర్ రాసి ఇవ్వాల్సి ఉండగా ఆలేరు సిహెచ్సి ఆసుపత్రిలో మాత్రం అందుకు భిన్నంగా జనరల్ ఓపి లో రోగులకు తన సేవలందిస్తూ ఇంగ్లీషు మందులను రాసి ఇస్తున్నట్లు తెలుస్తోంది. రోగులకు రాసిన మందులను ఆయుష్ కంపౌండర్ ఆయుర్వేద, లేదా ఇంగ్లీషు మందులు ఏవి ఇస్తున్నారో తెలియాల్సి ఉంది.ఆయుష్ డాక్టర్ ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విధులు నిర్వహించాలని కచ్చితమైన నిభందనలు ఉన్నా ఏనాడూ సరైన సమయంలో విధులకు హాజరైన సందర్భం లేదని ఆరోపణలు ఉన్నాయి.అంతేకాకుండా ఇక్కడ పని చేసే కంపౌండర్ ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు డ్యూటీలో ఉండాలని నిబంధనలు ఉన్నా సుమారుగా దశాబ్ద కాలం గా ఇక్కడే విధులు నిర్వహిస్తూ ఏరోజు విధుల సమయానికి హాజరు కాదని ఆసుపత్రి వర్గాలు చర్చించుకుంటున్నాయి. జనరల్ ఓపీలో ఆయుష్ వైద్యులు ఇంగ్లీషు మందులు రాయడం ఆలేరు సిహెచ్సీ లో జనరలే అయిపోయింది. ఈ విషయం పై ఆయుష్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ హేమలత ను వివరణ కోరగా ఇంగ్లీషు మందులు అల్లోపతి వైద్యం వద్దనే ఆయుర్వేద వైద్యం అందించడానికి ఆయుష్ వైద్యులు ఐదేండ్లు చదువుకొని వచ్చారని ఆవిధంగా చికిత్స చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.




# ‘పది’ పరీక్షలకు సర్వం సిద్ధం

*** జిల్లా వ్యాప్తంగా 19,715 మందికి 109 పరీక్ష కేంద్రాలు**

*** 18 నుంచి ప్రారంభమవుతున్న పబ్లిక్ పరీక్షలు**

**ప్రజాపక్షం/నల్లగొండ :** పదవ తరగతి పరీక్షలు ఈ నెల 18 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగే పరీక్షల నిర్వహణకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేసింది. జిల్లా వ్యాప్తంగా 19,715 మందికి గాను 19,302 మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా 413 మంది ప్రైవేట్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 109 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.




ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12: 30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. విద్యార్థుల సబ్జెక్టులతో పాటు మార్చి 26న సైన్స్ పార్ట్ 1 (ఫిజికల్ సైన్స్), 28న సైన్స్ పార్ట్ 2 (బయోలజికల్ సైన్స్) తోపాటు ఏప్రిల్ 1న ఒకేషనల్ కోర్సు (థియరీ) పరీక్షలు ఉదయం 9:30 నుండి 11:30 గంటల వరకు జరుగుతాయి. పరీక్షల నిర్వహణకు 6 ఫ్లైయింగ్ స్క్వాడ్స్ నియమించి ప్రతి పరీక్షా కేంద్రంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. పరీక్ష ప్రారంభానికి 9:30 ఉన్నప్పటికీ 5 నిమిషాలు అదనంగా అనుమతి ఇవ్వబడుతుంది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షల సమయంలో సమీపంలో ఉన్న జీరాక్స్ సెంటర్లు మూసివేసేందుకు యజమానులకు ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు. అన్ని కేంద్రాల్లో బెంచీలు, త్రాగునీరు, ఫ్యాన్లు, లైట్లు, మరుగుదొడ్లు ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. పరీక్షకు వచ్చే విద్యార్థులంతా హాల్‌టికెట్‌తో హాజరు కావాలని, ఎలాంటి ఇబ్బందులు కలిగినా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో 24 గంటలు కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని, అట్టి కంట్రోల్ రూం నెం.9121212513 ఏర్పాటు చేశారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాన్ని ఒకరోజు ముందే చూసుకోవాలని పరీక్ష సమయానికి గంట ముందే పరీక్ష కేంద్రంకు చేరుకునేందుకు వెసులుబాటు కల్పించుకోవాలి. పరీక్ష రాసేందుకు వచ్చే విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లో స్కూల్ యూనిఫామ్ ధరించకూడదు. డిజిటల్ చేతి గడియారాలు, సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి లేదు.



## పకడ్బందీగా ఎన్నికల నిబంధనలు అమలు చేయాలి

### కలెక్టర్ హనుమంతు కె.జెండగే



**ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్:** ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే నోడల్ అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు విడుదల చేసిన నేపథ్యంలో శనివారం ఆయన వివిధ విభాగాల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఎన్నికల నిబంధనలను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని, 24, 48,72 గంటలలో నిబంధనల మేరకు ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్, ప్రయివేటు స్థలాలలో పోస్టర్లు,బ్యానర్లు, ఫ్లెక్సీలు, అడ్వర్టయిజ్మెంట్స్, కటౌట్స్ తొలగించాలని ఆదేశించారు. 1950 ద్వారా, కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని, అలాగే ‘సి‘ విజిల్ యాప్ ఫిర్యాదులను వంద నిమిషాలలో పరిష్కారం చేయాలని సూచించారు. ఎం.సి.సి. టీములు క్షేత్రస్థాయిలో నిబంధనలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోం, నోడల్ అధికారులు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కస్టమ్ మిల్లింగ్ రైస్ వేగవంతం చేసి లక్ష్యాన్ని సాధిస్తాం

### కలెక్టర్ జె.శ్రీనివాస్



**ప్రజాపక్షం/నల్లగొండః** వానాకాలానికి 2023/24 సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సి ఎం ఆర్) వేగవంతం చేసి లక్ష్యాన్ని సాధిస్తామని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ తెలిపారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి ఎస్ చౌహన్ హైద్రాబాద్ నుండి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు,పౌర సరఫరాల శాఖ అధికారులతో సి ఎం ఆర్ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 2023/24 వానాకాలం సి ఎం ఆర్ మిగిలిపోయిన 2 లక్షల759 మెట్రిక్ టన్నులను వేగవంతం చేసి ఎఫ్ సి ఐ పంపించాలని కమిషనర్ ఆదేశించారు.ఇందుకుగాను ప్రతిరోజు 3000 మెట్రిక్ టన్నులు లక్ష్యంగా తీసుకోవాలని సూచించారు. 2022/23 యాసంగి సి ఎం ఆర్ మిల్లర్ల నుండి సక్సెస్ ఫుల్ బిడ్డర్లకు ధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. 2023/24 యాసంగి ధాన్యం సేకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై డి ఎం నాగేశ్వర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధులు సోకకుండా చూసుకోవాలి



**ప్రజాపక్షం/వేములపల్లి:** పశువులకు గాలి కుంటు వ్యాధులు రాకుండా ముందస్తు ఉచిత టీకాలను వేయించుకోవాలని పశు వైద్యాధికారి సందీప్ కుమార్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధులు రాకుండా ఈనెల 15 నుండి ఏప్రిల్ 10 వరకు పశు వైద్యాధికారులు మండలంలోని అన్ని గ్రామాలలో తిరుగుతూ ఉచితంగా టీకాలు వేయనున్నట్లు ఆయన తెలిపారు. రైతులు తమ పాడి పశువులకు టీకాలు వేయించుకొని పశువులు ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలని అన్నారు. గ్రామాలలో తిరిగే తమ సిబ్బందికి రైతులు సహకరించాలని కోరారు.

## సేవాభావాన్ని అలవర్చుకోవాలి



**ప్రజాపక్షం/ హాలియా:** విద్యార్థులు కాలేజీ దశనుంచే సేవాభావాన్ని అలవర్చుకోవాలని హాలియా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పరిగి రవికుమార్ అన్నారు. జాతీయ సేవా పథకం లో భాగంగా హాలియా మున్సిపాలిటీలోని ఇబ్రహీంపేట గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రిన్సిపల్ రవికుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి మద్దిలేటి లు మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే సామాజిక స్పృహ కలిగి ఉండాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను ఈ జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. కాలేజీ దశనుంచే సామాజిక సేవను అలవాటు చేసుకోవడం వలన విద్యార్థులు జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు కలిగి ఉంటారని చెప్పారు. ఇబ్రహీంపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు మొదటి రోజు చెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ కౌన్సిలర్ ఎడవెల్లి అనుపమ నరేందర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కళాశాల కోఆర్డినేటర్ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగీతరావు, చాపల సైదులు, మహమ్మద్ అక్బర్, చాపల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సౌకర్యం కల్పించిన ఎంపిపి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంలో శనివారం ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి మూడు బోర్లకు ఫ్రెస్సింగ్ చేయించి, నూతన మోటార్లను బిగించి ఆ ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఎండాకాలం మంచి నీటి సమస్య రాకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తామని ఎంపిపి అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, ఎంపిటిసి జగన్, మాజీ ఎంపిటిసి ఇస్లావత్ శంకర్‌నాయక్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, మంగ్యానాయక్, మాజీ సర్పంచ్ బోడ యాదయ్య, బూడద మల్లేష్‌యాదవ్, బచ్చనబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి కార్పోరేషన్ ద్వారా పేదలకు న్యాయం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయడం వల్ల పేద రెడ్డి కుటుంబాలకు ఆర్థికంగా చేయూత లభిస్తుందని మిర్యాలగూడ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు అనుముల మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని రెడ్డి సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి గతంలో నిర్వహించిన రెడ్డి సమరహేరి సభలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారని అన్నారు. నిరుపేద రెడ్డిలకు కార్పోరేషన్ ద్వారా న్యాయం జరుగుతుందన్నారు. కార్పోరేషన్ ఏర్పాటు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి, సహకరించిన మంత్రులకు



ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాప చెన్నారెడ్డి, గార్లపాటి శ్రీరాంరెడ్డి, నామిరెడ్డి రమేష్‌రెడ్డి, ఎన్.నరసింహారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నరేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, ఎర్రమాద వెంకట్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎరసాని నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

# బిజెపి నిరంకుశ పాలనకు చరమగీతం

**ప్రజాపక్షం/నందికొండ:** దేశంలో బిజెపి నిరంకుశ పాలన చేస్తుందని దర్యాప్తు సంస్థలను, వ్యవస్థలను తమ చెప్పు చేతల్లో పెట్టుకొని బిజెపి ప్రభుత్వం రాజ్యాధికారాన్ని దుర్వినియోగం చేస్తుందని టిఆర్ఎస్ నాయకుడు కౌన్సిలర్ హేరేకర్ రమేష్ జి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర దర్యాప్తు సంస్థని బిజెపి ప్రభుత్వం తమ జేబు సంస్థ గా మార్చుకొని కెసిఆర్ కుటుంబం పై కక్ష సాధింపు చర్యలకు దిగిందని, ప్రజాస్వామ్యంలో ఇటువంటి చర్యలు సమంజసం కాదని బిజెపి చేష్టలను ప్రజలందరూ గమనిస్తున్నారని త్వరలోనే బిజెపికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. తక్షణమే కల్వకుంట్ల కవితను విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కవిత అక్రమ అరెస్టు
కు నిరసనగా శనివారం నాగార్జునసాగర్ టౌన్ టిఆర్



ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మొదట బస్టాండ్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి ఆ తరువాత హైదరాబాద్,మాచర్ల జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన రాక పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు చాంద్ బాషా, వీరయ్య , ప్రధాన కార్యదర్శి బూషరాజుల కృష్ణయ్య, చంద్రమౌళి , వెంకటయ్య యాదవ్, ఊర శ్రీనివాస్, సిరికొండ మధు , గుజ్జుల కొండలు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్

**ప్రజాపక్షం/డిండి;** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం డిండి పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు పోషకాహారం, చిరు ధాన్యాలు, పప్పులు, అకుకూరలు, పండ్లు, కూరగాయలు, రాగి జావ తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ కల్లు రేణుకరెడ్డి, కెజిబివి ఎస్ఓ లక్ష్మీ , అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయునిలు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎస్సీ కమ్యూనిటీ, అంబేద్కర్ భవనాల నిర్మాణానికి స్థలం కేటాయించాలి



**ప్రజాపక్షం/మునగాల:** మండల కేంద్రంలోని ఎస్సీలకు సంబంధించిన అంబేద్కర్ భవనం, ఎస్సీ కమ్యూనిటి భవనం నేషనల్ హైవే విస్తరణలో కోల్పోయిన భవనాలు నిర్మించడానికి సరైన స్థలం లేక నేటికి ఆ భవనాల నిర్మాణాలు జరగలేదని మునగాల గ్రామానికి చెందిన అంబేద్కర్ సేవా సమితి నాయకులు శనివారం మునగాల తహసిల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సబ్ స్టేషన్‌కు ఎదురుగా ఉన్న పాత తహసిల్దార్ కార్యాలయ ఖాళీ స్థలం, లిఫ్ట్ ఇరిగేషన్ గోడౌన్ ఖాళీ స్థలాలు నిరుపయోగంగా ఉన్నందున వెంటనే ఆ స్థలాలను ఈ భవన నిర్మాణాలకు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిపి రామయ్య, ఎల్. నాగబాబు, ఎల్. రాజేష్, గట్టు గురుమూర్తి, యాతాకుల శ్రీకాంత్, వై. రవి, ఎల్. ఈదయ్య, సొంపంగు చిన్న లింగయ్య, బండారు సుధాకర్, ఎల్. నవీన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతో ఆరోగ్యానికి మేలు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** పోషకాహారంతో ఆరోగ్యానికి మేలు జరుగుతుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ అన్నారు. శనివారం ఆమె మండల పరిధిలోని పెండ్లీపాకుల, బాబ్లతండా, దోనియాల అంగన్‌వాడీ సెంటర్లతో పాటు కొండమల్లేపల్లి సెక్టార్ పరిధిలోని అన్ని సెంటర్లలో శనివారం గర్భిణిలు, బాలింతలకు పోషణ పక్షంలో భాగంగా పోషకాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణిలు చిరు ధాన్యాలు, పండ్లు, కూరగాయలు, పాలు, చేపలు, మాంసం, క్యారెట్, బీట్‌రూట్, ఆకు కూరలు మొదలగు వాటిని ఆహారంగా తీసుకోవడంతో ఆరోగ్యంగా ఉన్న పిల్లలు పుడతారని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో బొమ్మలు, అసెస్‌మెంట్ చార్ట్ ద్వారా విద్యార్థులకు విద్యా నైపుణ్యాలు ఎలా నేర్పిస్తారో ఆమె తల్లులకు వివరించారు.

## రఘువీర్ గెలుపే లక్ష్యం

**ప్రజాపక్షం/ హాలియా:** నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్న కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా యువత పనిచేయాలని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌరీ రాజా రమేష్ యాదవ్ అన్నారు. శనివారం సాగర్ నియోజకవర్గంలోని గుర్రంపూడ్ లో జరిగిన ఒక సమావేశంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజా రమేష్ కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చేతికి దండకట్టి నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న రఘువీర్ రెడ్డి గెలుపుకు పార్టీ శ్రేణులు పనిచేయాలని ఈ సందర్భంగా కోరారు.

## విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ



**ప్రజాపక్షం/మునగాల:** విద్యార్థులు కష్టపడి ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని బేతేస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్, కరుణశ్రీ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ట్రినిటి పాఠశాల విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్, శాప్నర్స్ లను అందజేశారు. పదవ తరగతిలో పరీక్షలు బాగా రాసి పదికి పది గ్రేడ్ మార్కులు తీసుకరావాలని అన్నారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే పదవ తరగతి మార్కులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ముల్లంగి జానకి వనజ, ప్రిన్సిపాల్ ముల్లంగి జాకబ్‌రాజు, ఉపాధ్యాయులు వీరస్వామి, సావిత్రి, శీరిష తదితరులు పాల్గొన్నారు.

## ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్యాడ్ల పంపిణీ



**ప్రజాపక్షం/నాంపల్లి;** మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళికృష్ణ, పాఠశాల ఎస్‌వో విజయ, సైదులు, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడి నియామకం



**ప్రజాపక్షం/నాంపల్లి;** నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కత్తి రవీందర్ రెడ్డికి శనివారం మండల కేంద్రంలోని జయ ఫంక్షన్ హాల్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మునుగోడు ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరై నియామక పత్రాన్ని అందజేసి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కత్తి రవీందరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని, తన పై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నిక చేసినందుకు ఎంఎల్‌ఏ రాజగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు ఏరెడ్ల రఘుపతిరెడ్డి, పూల వెంకటయ్య, పిఏసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, మాజీ అధ్యక్షులు కొమ్ము బిక్షం, సంజీవరెడ్డి, నారాయణరెడ్డి, శివారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి దామన్నకు దన్యవాదములు



**ప్రజాపక్షం/సూర్యాపేట-టటౌన్:** సూర్యాపేట మున్సిపాలిటి అభివృద్ధి పనుల నిమిత్తం మూడు కోట్ల 30 లక్షల రూపాయల ఎస్‌డిఎఫ్ నిధులు మంజూరు చేపించిన మాజీ మంత్రి వర్యూలు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి ప్రత్యేక ధాన్యవాదములని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ హార్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 100 రోజుల్లోనే దామన్న నిధులు మంజూరు చేయించడం హార్షనీయమన్నారు. త్వరలో పట్టణంలో డ్రైనేజీ కాలువలు, కల్వర్టులు నిర్మిస్తారని అన్నారు.

## పదవతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**ప్రజాపక్షం/చివ్వెంల:** ఈ నెల 18 నుండి 30 వరకు జరగనున్న పదవతరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి శనివారం తెలిపారు. మండల కేంద్రంలోని జడ్‌పిహెచ్‌ఎస్‌తో పాటు తిరుమలగిరి జడ్‌పిహెచ్‌ఎస్ పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 9:30గంటల నుండి 12:30ల వరకు పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. విద్యార్థిని,విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఒక గంట ముందు చేరుకోవాలన్నారు. చివ్వెంల జడ్‌పిహెచ్‌ఎస్ పరీక్షాకేంద్రంలో 198 మంది విద్యార్థులు, తిరుమలగిరి జడ్‌పిహెచ్‌ఎస్ పరీక్షా కేంద్రంలో 114 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎలక్ట్రానిక్స్ వస్తువులైన సెల్‌ఫోన్స్, డిజిటల్ వాచెస్ తీసుకుని రావద్దన్నారు. పదవతరగతి పరీక్షల విజయవంతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ బదిలీ

**ప్రజాపక్షం/సూర్యాపేట:** సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల, గవర్నమెంట్ హస్పటల్ సూపరింటెండెంట్ డి. మురళిధర్‌రెడ్డి అసీఫాబాద్ ప్రొఫెసర్ ఆఫ్ జనరల్ సర్జియన్‌గా శనివారం బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఇంఛార్జి సూపరింటెండెంట్‌గా ఉన్న అనూనయి నియామకం అయ్యారు.

## మంత్రి ఉత్తమ్‌కు వినతి



**ప్రజాపక్షం/మునగాల:** మునగాల నుండి తాడ్వాయి వయా మొద్దుల చెర్వు స్టేజీ వరకు సుమారు మూడు కోట్ల రూపాయలతో బిటి రోడ్డు మంజూరు చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి శనివారం సచివాలయంలో వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుచ్చిపాపయ్య మాట్లాడుతూ ఉత్తమ్ పద్మావతిరెడ్డి సహకారంతో మండలంలోని అన్ని గ్రామాల్లో మౌళిక సదుపాయల కల్పనకు కృషి చేస్తారని అన్నారు. బిటిరోడ్డు ఎస్టిమేషన్ కాఫీని ఛీఫ్ సెక్రటరీకి పంపించారని తెలిపారు.

# రక్తహీనత పరీక్షలు చేయించుకోవాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ప్రతి ఒక్కరు ప్రభుత్వ వైద్యశాలలో రక్త హీనతపరీక్షలు చేయించుకోవాలని అంగన్‌వాడి టీచర్ రాచమళ్ల నాగమణి అన్నారు.శనివారం మండలంలోని రాయినిగూడెం అంగన్‌వాడి కేంద్రంలో టెస్ట్,టాక్,ట్రీట్‌మెంట్‌లో భాగంగా కిశోర బాలికలు, గర్భిణీ, బాలింతలకు రక్తహీనతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్త హీనత లేకుండా ఆరోగ్యంగా ఎలా ఉండాలో అవగాహన కల్పించారు.రక్తహీనతతో బాధపడేవారు పోషక పదార్థాలు తీసుకోవాలని,రోజు తీసుకునే ఆహారంలో గుడ్లు,పాలు,ఆకుకూరలు సమృద్ధిగా



తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ బాలచంద్రకళ,ఆయా అమరా రపు నాగమణి,ఆశా కార్యకర్తలు, గర్భిణీ,బాలింతలు,కిశోర బాలికలు పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్

**ప్రజాపక్షం/కోదాడ:** పట్టణంలో ద్విచక్ర వాహనాలకు భారీ శబ్దం చేసే సైలెన్సర్లను బిగించి శబ్ధ కాలుష్యంతో ఇబ్బంది పెడుతున్న యువకుల ద్విచక్రవాహనాలను కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ ఆధ్వర్యంలో శనివారం పట్టుకున్నారు.వాహనాలను స్టేషన్‌కు తరలించి సైలెన్సర్లను తొలగించి



వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలకు అత్యధిక శబ్దం ఇచ్చే సైలెన్సర్లను బిగిసే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నెంబర ప్లేట్ లేని వాహనాలు నడిపే యువత లైసన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లుగౌడ్,కానిస్టేబుల్ ఖయ్యూం, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంఎల్‌సి కవిత అరెస్టుకు నిరసనలు



**ప్రజాపక్షం/సూర్యాపేట:** ఎంఎల్‌సి కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా బిఆర్ఎస్ శ్రేణులు శనివారం నల్ల బ్యాడ్జిలతో ఆందోళనలు చేశారు. జిల్లా నలుమూలల నుండి బిఆర్ఎస్ కార్యకర్తలు రోడ్లపై బైఠాయించారు. మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మాజీ మంత్రి, శాసనసభ్యులు జగదీష్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వేయి మంది మోదీలు, రేవంత్‌లు వచ్చినా భయపడేది లేదని స్పష్టం చేశారు. ఎలాంటి మచ్చలేకుండా ఎంఎల్‌సి కవిత బయటకు వస్తారని నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ నాయకుల రాస్తారోకో

ప్రజాపక్షం/మునగాల: తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని కెసిఆర్‌ని ఎదుర్కోలేక రాజకీయంగా దెబ్బతీయాలనే కుట్రలో భాగంగా ప్రధాని మోడి కేంద్ర సంస్థలను తన అధీనంలోనే ఉంచుకుని రాజకీయ ప్రత్యర్థులపై దర్యాప్తు సంస్థలను అక్రమంగా ఉసిగొల్పి బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితపై అక్రమ కేసు పెట్టడం సరికాదని బిఆర్ఎస్ నాయకులు సుంకర అజయ్‌కుమార్ శనివారం మండిపడ్డారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి రహదారిపై రాస్తారోకో నిర్వహించి అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లోనే ఉండగా, ఈడి సోదాల పేరుతో అరెస్టు చేయడం తగదన్నారు. తెలంగాణ సాధకుడు కెసిఆర్ మనోధైర్యాన్ని ఎవరు కదిలించలేరని, ఇటువంటి ఆటుపోట్లను చూసిన ఉక్కు గుండె కెసిఆర్‌ది అన్నారు. కవితను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తొగరు రమేష్, నాయకులు కందిబండ సత్యనారాయణ, యలక వెంకటరెడ్డి, తొగరు సీతరాములు, రామిరెడ్డి, కోలా ఉపేందర్, లక్యానాయక్, ఉడుం కృష్ణ, ఎలుపి రామయ్య, గన్నా నర్సింహరావు, ఎల్. నాగబాబు, నాగిరెడ్డి, నవీన్‌రెడ్డి, నాగుల్‌పాషా, ఎస్‌కె సైదా, చెన్నారెడ్డి, రాజేష్, గట్టు గురుమూర్తి, రవి, శ్రీకాంత్, ఈదయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎర్కారం, బాలెంల గ్రామాల్లో పోలీస్ కవాతు

**ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్:** త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని శాంతిభద్రతలపై ప్రజలకు నమ్మకం కలిగించడానికి శనివారం మండల పరిధిలోని ఎర్కారం, బాలెంల గ్రామాల్లో పోలీస్ కవాతు నిర్వహించినట్లు సూర్యాపేట డిఎస్పీ జి.రవి అన్నారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అదేశాల మేరకు




సి,ఐ,ఎస్,ఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులతో కవాతు నిర్వహించారు. ఎన్నికల ముందు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు, గొడవలు జరగకుండా ప్రతి పౌరులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ సురేందర్‌రెడ్డి, ఎస్ఐ బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సహకారంతో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు,కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ సైదా,గౌడ సంఘం సొసైటీ అధ్యక్షుడు,19వ వార్డు కాంగ్రెస్ అద్యక్షుడు వల్లపుదాసు కృష్ణగౌడ్‌లు అన్నారు.శనివారం మున్సిపాలిటి పరిధిలోని 19వ వార్డుకు విద్యుత్ ఏఈ రాంప్రసాద్ విద్యుత్ స్తంభాలు మంజూరు చేయగా విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులోతాగునీటి,సిసి,డ్రైనేజీ సమస్యలనుమంత్రి ఉత్తమ్ దృష్టికి తీసుకవెళ్లి అధిక నిధులతో పనులనుపూర్తి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో షేక్ రఫీ, కుక్కల మధుబాబు, విజయ్, మీరా, సైదులు,కాంగ్రెస్ నాయకులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## చిరుధాన్యాలలో అధిక పోషకాలు



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** చిరుధాన్యాలతో తీసుకోవడం వలన అధిక పోషకాలు లభిస్తాయని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం మున్సిపాలిటిలోని అంగన్‌వాడి కేంద్రం 2లో పోషణ పక్షం, పోషణ బి పడాయి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు రోజువారి ఆహారంలో చిరుధాన్యాలు అలవాటు చేసుకోవాలని, పిల్లలకు చిరుధాన్యాలు అందించడం వలన రక్తహీనతను తగ్గిస్తుందని పిల్లలకు ఎదుగుదలకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్, ఆయాలు ఉపేంద్ర,నాగమణి, బాలింతలు,గర్భిణీలు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు 123వ జయంతి



**ప్రజాపక్షం/మునగాల:** అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతిని శనివారం ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో, గాంధీ పార్కులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవేటి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ ఆనాటి తెలుగు రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు అమరణ నిరహర దీక్ష చేపట్టి తెలుగు జాతికి వెన్నతెచ్చిన వ్యక్తి అని, ఆయన త్యాగం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ మండల అధ్యక్షులు కాపర్తి మణికంతకుమార్, పివిడి ప్రసాద్, చిల్లంచర్ల ప్రభాకర్, కుక్కడపు పిచ్చయ్య, చిలంచర్ల శ్రీనివాస్, కందిబండ మంగేష్, కందిబండ శ్రీనివాస్, చెక్క కిషోర్, బ్రహ్మదేవర అఖిల్, మద్ది సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

**ప్రజాపక్షం/మునగాల:** గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో మద్యాహ్న భోజనం కార్మికులకు నెల నెల బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బిఎస్ఎఫ్ఐ నియోజకవర్గ అధ్యక్షులు కత్తి నాగబాబు శనివారం ఆయన ఒక ప్రకటనలో కోరారు. గత ప్రభుత్వం మద్యాహ్న భోజన కార్మికులకు నెలకు మూడు వేల రూపాయలు వేతనం ఇస్తామని నేటి వరకు అమలు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నేటి ప్రభుత్వం తక్షణమే స్పందించి కనీస వేతనం 26వేలు రూపాయలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుడ్డుకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, వంటగ్యాస్ సబ్సీడీ, వంట పాత్రలు, మౌళిక సదుపాయలు, కాటన్ బట్టల యూనిఫాం ఇవ్వాలని కోరారు.

# మా భూమి పట్టా నే... వక్ఫ్ బోర్డ్ కాదు..

## తప్పుడు ప్రచారం చేయవద్దు.

### బాధిత రైతులు మారెళ్ల రాములు, నర్సింగరావు

**ప్రజాపక్షం / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:** తమ తాతల కాలం నుండి పట్టా భూమిలో సేద్యం చేసుకుంటూ జీవిస్తున్నామని,చనిపోయిన తమ తండ్రి, తాత, నానమ్మల సమాధులు ఈ భూమిలో ఉన్నాయని ఈ పట్టా భూమిని వక్ఫ్ బోర్డు భూమి అనడం సరైనది కాదని బాదిత రైతులు మారెళ్ల రాములు,మారెళ్ల నర్సింగరావు లు అన్నారు.తమ కుటుంబ సభ్యుల పూర్వీకుల సమాధులు సైతం ఉన్నాయని 1954 నుండి ఇప్పటివరకు విద్యుత్ బిల్లులు కూడా ఉన్నాయని తెలిపారు. తమ భూమి అని నిర్దారణ చేసే రెవెన్యూ రికార్డులను మీడియా కు శనివారం విడుదల చేసారు. ఇటీవల కొందరు తమ భూమి వక్ఫ్ బోర్డు భూమి అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని భాదిత రైతులు ఆలేరు మండలం కొలనుపాక లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. తరతర కాలం నుంచి తాతలు, తండ్రులతో పాటుగా తాము ఈ భూమినే సేద్యం చేసుకుంటున్నామని,పట్టా భూమిని కావాలనే కొంతమంది వక్ఫ్ బోర్డు భూమిగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. కొలనుపాక గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 1646 లో 11 ఎకరాల 23 గుంటలు, 1647 లో 2 ఎకరాల 15 గుంటలు 1950 సంవత్సరం నుండి తమ కుటుంబమే కాస్తుకు కబ్జా కలిగి



ఉన్నామని అందుకు సంబంధించిన అన్ని పత్రాలు తమ వద్ద ఉన్నాయని చెప్పారు.నాటి పట్టాదారుడైన సైదా బందెల్లి ద్వారా రక్షిత కౌల్దార్ చట్టం ప్రకారం తమ తాత మారెల్లి లక్ష్మి నర్సయ్య కు వచ్చిందని తహశీల్దారు రెవెన్యూ రికార్డులలో కాస్రా పహాణీల్లో ఇప్పటికి పట్టా భూమిగా నమోదై ఉందని వివరించారు.నాటి నుండి మా తాత మారెల్లి లక్ష్మి నర్సయ్య పేరు కబ్జా,అనుభవదారుగా వస్తుంటే 197374 సంవత్సరంలో పట్టాదారుల కాలంలో ఉన్న సైదా బందీ పేరును తొలగించి కొలనుపాక మసీద్ కమిటీ పేరును అక్రమంగా నమోదు చేసారని అన్నారు.రెవెన్యూ అధికారులు పట్టాదారుడుగా ఉన్న సైదా బంది పేరును ఎందుకు తొలగించారో ,మసీదు కమిటీ అని ఎందుకు నమోదు చేసారో రికార్డు లేదన్నారు. ఇందుకు గల సాక్షాదారాలు తమ వద్ద ఉన్నాయని 1987 సంవత్సరంలో భువనగిరి న్యాయస్థానంలో ఓఎస్ నం. 22/1985 ప్రకారం భూమి రక్షిత కౌలుదారు భూమే అని జడ్జిమెంట్ జారీ చేసిందన్నారు. మరొకసారి ఓఎస్ నం. 180/1997 ద్వారా భువనగిరి న్యాయస్థానం ఇంజక్షన్ ఆర్డర్ సైతం జారీ చేసిందన్నారు. 1998లో అప్పటి భువనగిరి సబ్ కలెక్టర్ ప్రవీణ్ ప్రకాష్ ఎల్.ఆర్ నం. బి/325/98 ద్వారా రక్షిత కౌలుదారు చట్టం ప్రకారం మారెళ్ళ లక్ష్మీ నర్సయ్య వారసులకు పట్టాదారు పాస్ బుక్కులు మంజూరు చేయాలని ఉత్తర్వులు కూడా జారీ చేయడం జరిగిందని వివరించారు.ఆ తర్వాత ఇప్పటికీ ఏనాడు ఈ భూమి వారిదని రాలేదని గత రెండేళ్ళ క్రితం మీ భూమి మీకే ఇస్తామంటూ తమకు రెండు కోట్ల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారన్నారు. వారికి డబ్బులు ఇవ్వకుంటే దౌర్జన్యంగా మా భూమి పైకి వచ్చి మమ్మల్ని బెదిరింపులకు గురి చేయడంతో ఎఫ్ ఐఆర్ నం. 23/2022 ద్వారా వారి పై పోలీసులు కేసులు నమోదు చేసారన్నారు.ఎలాంటి ఆధారాలు,రికార్డులు లేనప్పటికీ తప్పుడు పత్రాలతో జిల్లా కలెక్టర్ ను సైతం తప్పుదోవ పట్టిస్తున్నారని హైకోర్టులో 5779/2023 రిట్ పిటీషన్ కేసు పెండింగ్లో ఉండగా వక్ఫ్ బోర్డు భూమి అని జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఎలా చేస్తారని అన్నారు. ఈ భూమికి సంబంధించిన అన్ని సాక్షాధారాలు, రికార్డులు తమ వద్ద ఉన్నాయని జిల్లా కలెక్టర్ ప్రత్యేక విచారణ చేసి సుమారు 50 సంవత్సరాలకు పైగా కబ్జా లో ఉండి సేద్యం చేస్తున్న తమకు పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేయాలని కోరారు.

## దేవస్థాన అధికారులపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం / యాదరగిరిగుట్ట :** యాదగిరిగుట్ట దేవస్థానంలో నిన్న విక్రయించినటువంటి పులిహోరలో ఎలుక రావడంపై, నాణ్యత లేకపోవడంపై బిజెపి పట్టణ శాఖ ఆద్వర్యంలో యాదగిరిగుట్ట దేవస్థాన ఈవో ఆఫీస్ ఎదురుగా ధర్నా నిర్వహించారు. పులిహోర నాణ్యత, భక్తులకు మౌలిక వసతుల విషయంలో సంబంధిత అధికారుల చర్యలు తీసుకోవాల్సిందిగా ఈఓ రామకృష్ణారావుకు మెమోరాండం అందజేశారు. పట్టణ అధ్యక్షుడు కర్రే ప్రవీణ్, రచ్చ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళియాదవ్, జిల్లా కార్యదర్షి కదురి అచ్చయ్య, మండల అధ్యక్షులు సత్యం, పట్టణ ఉపాధ్యక్షులు బండారపు మల్లేశం, చిత్తర్ల కృష్ణ, దొమ్మట ప్రభాకర్, నల్లవాసు రెడ్డి, లెంకలపల్లి శ్రీను, గుండ్లపల్లి మధు రాఘవుల సాయికిరణ్, శివరాత్రి శ్రీశైలం, కొన్నె ప్రశాంత్, బుచ్చిబాబు, సుడగని శివ, సండే శివ, శ్రీకాంత్, ఆకుల దేవేందర్ పాలుగుల సురేష్, కర్ణ, కర్రే శ్యామ్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## మోడీ దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు



**ప్రజాపక్షం/మోటకొండూరు:** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ బి.ఆర్.ఎస్ పార్టీ పిలుపు మేరకు మోటకొండూర్ పట్టణ కేంద్రంలో యువజన విభాగం అధ్యక్షులు బోట్ల మహేష్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండీ. బురాన్, ఆలేరునియోజవర్గ యువజన విభాగం జనరల్ సెక్రెటరీ జివిలిక పల్లి వెంకటేష్, టిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు బోట్ల ప్రశాంత్, నాంపల్లి బాను, రుద్రబోయిన సిద్దు, బీరకాయల రాకేష్, నారి నవీన్,నాయకులు, కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

## కవితను అరెస్టు చేయడం అప్రజాస్వామికం, అనైతికం

### అధికార దుర్వినియోగం, కక్షసాధింపు

**ప్రజాపక్షం / భువనగిరి :** బిఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడి అరెస్టు చేయడం అప్రజాస్వామికం, అనైతికం, అక్రమం అని జెడ్పిచైర్మన్ ఎలిమిటినేటి సందీప్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణరెడ్డి, మాజి ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టు నిరసనగా భువనగిరి పట్టణంలోని బాబు జగ్జీవన్ చౌరస్తాలో రోడ్డు దిగ్బంధం చేసి నిరసన రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కవిత అరెస్టును బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, ఈ అరెస్టు బిఆర్ఎస్ పార్టీని, అధినేత కేసిఆర్‌ను నైతికంగా దెబ్బతీసే కుట్ర అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో రాజకీయంగా లబ్దిపొందడానికే బిజెపి, కాంగ్రెస్ కుమ్మక్కై ఈ కుట్ర పన్నారని ఆరోపించారు. సుప్రీం కోర్టులో కేసు విచారణ జరుగుతుండగా కవితను అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. రాజకీయంగా బిఆర్ఎస్‌ను దెబ్బతీయాలనే దురుద్దేశంతో ఈ అరెస్టు జరిగిందన్నారు. ఈ అరెస్టును రాజకీయంగా, న్యాయపరంగా పార్టీ ఎదుర్కొంటుందని చెప్పారు. బిజెపి దురుద్దేశ పూరిత చర్యను ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని వెల్లడించారు. పదేళ్ల బిజెపి పాలనలో రాజకీయ ప్రత్యర్థులపై కక్షసాధింపు కోసం అధికారాన్ని, రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేయడం సర్వ సాదారణంగా మారిందన్నారు. ఈడి తొందరపాటుతో దూకుడుగా వ్యవహరించిందన్నారు. ఈడి స్వయంగా సుప్రీం కోర్టుకు ఇచ్చిన హామిని తుంగలో తొక్కి అరెస్టు చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు జిల్లా అధ్యక్షులు కొల్పుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, జడ్పిటిసి బీర్ మల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పార్టీ జిల్లా నాయకులు ఎడ్ల సత్తిరెడ్డి, పుట్ట వీరేష్ యాదవ్, ర్యాకల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, పార్టీ పట్టణ అధ్యక్షులు, కార్యదర్శులు, ఏవి కిరణ్ కుమార్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఇట్టబోయిన గోపాల్, కౌన్సిలర్ దిడ్డికాడ భగత్, మూడు మండలాల సంబంధించి, జిల్లా నాయకులు, మండల నాయకులు, మహిళా నాయకురాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఢిల్లీ పీఠంపై కాంగ్రెస్ జెండా ఖాయం

**ప్రజాపక్షం / అడ్డగూడూరు:** డిల్లి పీటంపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరి కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని తుంగతూర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శనివారం మండల పరిధిలో మానాయికుంట, అడ్డగూడూరు, జానకిపురం వరకు డబుల్ రోడ్డు పనులకు సుమారు 25 కోట్ల వ్యయంతో చౌల్లరామారం వద్ద శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తుంగతూర్తి నియోజకవర్గంలో ఇసుక దోపిడీ తప్ప అబివృద్ది చేయలేదు seను ఎమ్మెల్యే కాగానే రోడ్లను బాగుచేస్తానపి చెప్పాను. రోడ్లకు ముఖ్యమంత్రి రేవంత్, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో రోడ్లకు పెద్ద పీట వేస్తున్నామన్నారు. నిధులు మంజూరు చేసిన సిఎం, మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. బిక్కేరు వాగులో ఇసుక కోసం రింగురోడ్లు వేసారు. ప్రజలకు అవసరాలకు రోడ్లు వేయలేదని ఆరోపించారు. తెలంగాణ సమాజం సిగ్గు పడేలా లిక్కర్ స్కామ్ అడబిడ్డచేయడం తెలంగాణ పరువు తీసింది. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని రంగాల్లో దోచుకొని కుబేరులు అయ్యారు దేశాన్ని దోచాలకుంటే ప్రజలు బుద్దిచెప్పారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాజీమార్గంలో సమస్యల పరిష్కారం



**ప్రజాపక్షం / రామన్నపేట:** రాజీమార్గంలో సమస్యల పరిష్కారం, శాంతిభద్రతలకు సూచిక అని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి చందనలు పిలుపునిచ్చారు. మెగా లోక్‌అదాలత్‌లో భాగంగా ప్రిన్సిపాల్ జూనియరల్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో కార్యక్రమ ప్రారంభానికి ముందు జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సివిల్, క్రిమినల్ ఏ కేసులైనా పరిష్కారం ఇరు పార్టీలు వచ్చి సమస్యలు పరిష్కరించుకోవచ్చని, తద్వారా గ్రామాల్లో శాంతిభద్రతలు నెలకొంటాయన్నారు. లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారానికి న్యాయవాదులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు అందరు కృషి చేయాలన్నారు. కక్షిదారులు కోర్టును సంప్రదించి వారి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శోభన్‌బాబు, ప్రభాకర్, మొగులయ్య డేవిడ్, మామిడి వెంకట్‌రెడ్డి, యాదస్ యాదయ్య, దినేష్, సత్తయ్య, పోలీసు సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ మల్లయ్య, కోర్టు సూపరింటెండెంట్ నారగోని గంగాభవాని, బాలగోని శివరాజు, మండల లీగల్ సర్వీస్ అథారిటీ కమిటీ బి.సాయిదీప్, కోర్ట్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం / రామన్నపేట:** పెరిక కుల కార్పోరేషన్ ఏర్పాటు చేసి క్యాబినేట్‌లో ఆమోదం పొందడానికి కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే వేముల వీరేశంలకు జిల్లా పెరి కుల అధికార ప్రతినిధి కోట సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఏ ఒక్కరు మా గురించి పట్టించుకోలేదని, కాంగ్రెస్ ఏర్పాటు చేసిన కార్పోరేషన్‌తో మా అందరిలో ఆత్మ విశ్వాసం పెరిగిందన్నారు. ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడానికి తమవంతుగా కృషి చేస్తామన్నారు. గోదాసు సుగ్రీవులు, గోదాసు పృధ్వీరాజ్, బాల్తు నాగయ్య, ముత్తినేని మల్లేశం, ఉగ్గె రాజేష్, గోదాసు శ్రీమన్నారాయణ, కోట నరేందర్, రవి, మునీశ్వర్, ఉపేందర్, మహేష్, సతీష్, రాములు, శ్రీనివాస్, సత్యనారాయణ, పరుశురాములు, అజయ్, సాయిశ్వర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల గడపగడపకు ప్రచారం

**ప్రజాపక్షం/భువనగిరి:** భువనగిరి పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీలో భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం అధ్యక్షతన గడపగడపకు ప్రచార కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి విచ్చేసిన రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా అనేకమైనటువంటి బడుగు బలహీనులకు లబ్ధి చేరిందని తెలిపారు. తదుపరి భువనగిరి బిజెపి పార్లమెంట్ సభ్యులు బురా నర్సయ్య గౌడ్ గెలుపుకై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలో పట్టణ మాజీ అధ్యక్షులు పాదరాజు ఊమ శంకరరావు, జిల్లా కార్యదర్శి వైజయంతి, ఉడుత భాస్కర్, రాలబండి కృష్ణ చారి, రాజు చారి, కానుకుంట్ల రమేష్, కుచ్చుల మహేష్, కల్లూరు జహంగీర్, బండారు కార్తీక్, జిట్టా శివారెడ్డి, చీమల మహేష్, రావుల సంతోష్, కుచ్చుల రాము, ఉషా కిరణ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్ కోడ్ అమలుకు సహకరించాలి: ఆర్‌డిఓ



**ప్రజాపక్షం / మిర్యాలగూడ:** పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన సందర్భంగా శనివారం నుంచి పోలింగ్ జరిగే వరకు ఎన్నికల కోడ్ అమలుకు రాజకీయ పార్టీలు సహకరించాలని ఆర్డీవో జి.శ్రీనివాస్ రావు కోరారు. శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆయా రాజకీయ పార్టీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సభలు, సమావేశాలకు అనుమతులు తీసుకోని నిర్వహించాల్సి ఉంటుందన్నార. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఎన్నికల కోడ్ సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వార్డుల్లో గ్రామా ల్లో ఎన్నికల ప్రచార రాతలు చెడిపోయాలని, రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను తొలగించాలన్నారు. సమావేశంలో డీఎస్పీ కె.రాజశేఖర్‌రాజు, తహసీల్దార్ ఎన్. హరిబాబు, సీఐలు కె.వీరబాబు, నాగార్జున, ఎస్ ఐలు నరేష్, విజయ్‌కుమార్, డీఏవో లక్ష్మి , ఎన్నికల ఉప తహసీల్దార్ కల్పన, ఎస్ఎ జానిషరఫ్, ఆయా పార్టీల నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గంధం రామకృష్ణ, బలగ్గురు శ్రీనివాస్, కాసుల సత్యం, ఎండి.ఖుతుబుద్దిన్, దినేష్, సయ్యద్‌ఫారుక్‌లు పాల్గొన్నారు.

## పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ



**ప్రజాపక్షం / మిర్యాలగూడ:** రంజాన్ మాసం సందర్భంగా పట్టణానికి చెందిన కృష్ణ సాయి హాస్పిట్ నిర్వాహకులు డాక్టర్ మహానందచౌదరి సహకారంతో సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ షేక్ హమీద్ ముస్లీం కుటుంబాలకు రంజాన్ కిట్లను శనివారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది పవిత్ర రంజాన్ మాసంలో పలు ముస్లీం కుటుంబాలకు రంజాన్ కిట్లను అందచేస్తున్న డాక్టర్ మహానందచౌదరి సేవలు గొప్పవన్నారు. కార్యక్రమంలో శ్రీను, వహీద్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు పంపిణీ



**ప్రజాపక్షం/- నార్కట్‌పల్లి:** ఈ నెల 18 నుండి 10 వ తరగతి పరీక్షలు రాయనున్న పేద విద్యార్థులకు సహాయర్థంగా ఫ్యాడ్స్, పెన్నులను తొండలవాయ్ గ్రామానికి చెందిన యువజన నాయకులు బింగి మహేష్ యాదవ్ శనివారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరిగే పరీక్షలో విధ్యార్థులు కష్టపడి చదివి, తల్లిదంద్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు, ఎలాంటి ఒత్తిడి కాకుండా ఉండి పరీక్షలో మంచి ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ అని తెలిపారు

## విద్యార్థులు ఇష్టంతో చదువాలి




**ప్రజాపక్షం / నార్కట్‌పల్లి:** పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు ప్రణాళిక బద్దంగా ఇష్టంతో చదవాలని ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ సూచించారు. శనివారం నార్కట్‌పల్లి మండల కేంద్రం లోని ఉన్న గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఆసరా సంస్థ ఆధ్యర్యంలో భవిష్యత్తు ప్రణాళిక పుస్తకాలను పంపిణీ చేసి ఈ సందర్బంగా మాట్లాడుతూ పదవ తరగతి తర్వాత పలు కోర్సులు వాటితో భవిష్యత్తుపై అవగాహన పెంచేలా పుస్తకాన్ని రూపొందించి విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అశోక్, పాఠశాల ఉపాధ్యాయులు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోషకాలతో కూడిన భోజనాన్ని తీసుకోవాలి



**ప్రజాపక్షం /మునుగోడు:** గర్భిణీలు, బాలింతలు పోషకాలతో కూడిన భోజనాన్ని తీసుకోవాలని అంగన్వాడి టీచర్ నెల్లికంటి అన్నపూర్ణ అన్నారు. శనివారం మండలంలోని ఎలగల గూడెం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాలు చిరుధాన్యాలపై బాలింతలకు గర్భిణీలకు అవగాహన కల్పించారు. చిరుధాన్యాలు తినడం వలన పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మ, వసంత గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతోనే లోకసభ ఎన్నికల ముందు కవిత అరెస్టు

### రాజ్యాంగ సంస్థలను జేబు సంస్థలుగా వాడుకుంటున్న మోడీ ప్రభుత్వం.. మాజీ ఎంఎల్ఎ రవీంద్రకుమార్



**ప్రజాపక్షం / దేవరకొండ:** బిఆర్ఎస్ సినియర్ నాయకురాలు, ఎంఎల్‌సి కవిత అరెస్టు అక్రమమని, సుప్రిం కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా ఈడి సోదాల పేరుతో అరెస్టు చేయడం అక్రమమని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో ఎంఎల్‌సి కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను జేబు సంస్థలుగా వాడుకోవడం మోడీ ప్రభుత్వంలోనే చూస్తున్నామని అన్నారు. రాజకీయ సిరియల్ తలపించేలా ఇన్ని రోజులు విచారణ పేరుతో అయోమయానికి గురిచేసిన కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈడి తీరాలోకసభ ఎన్నికలకు ముందు అకారణంగా ఎంఎల్‌సి కవితను అరెస్టు చేయడం రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగం చేయడమే కాకుండా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని ప్రభుత్వాలను, ప్రతిపక్ష పార్టీలను ఈడి, సిబిఐలతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రగతి పథంలో ముందుకుపోయిన రాష్ట్రాన్ని చెల్లా చెదురు చేసి తన ఆధీనంలోకి తెచ్చుకునేందుకు బిజెపి జాతీయ నేతలు పన్నిన రాజకీయ కుట్రలో భాగమే కవిత అరెస్టు అని అన్నారు. ఈ వ్యవహారంపై చట్టసభల్లో న్యాయస్థానాల్లో పోరాడుతామన్నారు. అనంతరం మాజీ ఎంఎల్‌ఏ రవీంద్ర కుమార్‌ను అరెస్ట్ చేసేందుకు పోలీసులు యత్నించగాకార్యకర్తలకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగగా రవీంద్రకుమార్‌తో పాటు నాయకులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెలుగురి వల్లపురెడ్డి, రాజినేని వెంకటేశ్వర్‌రావు, దస్రునాయక్, పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రావు, నాయకులు ఆంజనేయులు, శ్రీనివాస్‌గౌడ్, బాలయ్య, జనార్ధన్‌రావు, అంజిరెడ్డి, పరమేష్, రాములు, వెంకటయ్య, తులసిరాం, రమేష్, రాఘవ, యాదగిరి, నర్సింహా, శ్రీను, జయప్రకాష్ నారాయణ, రైస్, సత్తార్, బాలు, వెంకటయ్య, విజయ్, మహేందర్, లక్ష్మ ణ్, మధు, రవి, మల్లేష్, వెంగల్‌రావు, సంజీవ, చంద్రమౌళి, హరికృష్ణ, తదితరులు ఉన్నారు.

## మాదిగలను విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వం



**ప్రజాపక్షం / సూర్యాపేట:** కేంద్ర ప్రభుత్వం మాదిగలను ఏబిసిబి వర్గీకరణ పేరుతో మాదిగలను విస్మరిస్తుందని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని మాదిగ జేఏసీ చైర్మన్, మాజీ ఎస్సీ కార్పొరేషన్ తొలి చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్‌లో మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం మాదిగ జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండమీద గోవిందరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పది సంవత్సరాలు ఎస్సీ వర్గీకరణ చేయకుండా అనేక కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను అన్ని రంగాల్లో ఎదగనీయకుండా చేసిందని విమర్శించారు. మాదిగలకు దామాషా ప్రకారం విద్య,వైద్య రంగాల్లో రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలు సత్తా చూపాలని పిలుపునిచ్చారు. మాదిగలంతా తమ హక్కుల సాధనకై ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. కార్యక్రమంలో మాదిగల జర్నలిస్టుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు బొజ్జ సంజయ్ ఎడ్వర్డ్, యూత్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు బొజ్జ సంజయ్, మాదిగ జేఏసీ సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షుడు జెఫన్యా, యూత్ అధ్యక్షులు బెజవాడ శ్రవణ్, కోదాడ, హుజూర్‌నగర్ అధ్యక్షులు నూకపంగు ఈదయ్య, రాంసైదులు, న్యాయవాదుల జేఏసి సంఘం అధ్యక్షుడు మామిడి మట్టయ్య, బచ్చలకూరి జానయ్య, ఎంపిటిసి కడప ఇసాక్, కొండమీది వెంకన్న పాల్గొన్నారు.

## ట్రస్మా ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఆశీర్వాద పూజ

### విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలి



**ప్రజాపక్షం / నల్లగొండ టౌన్ :** ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తే అంతిమ విజయం మీదే అవుతుందని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి విద్యార్థులకు సూచించారు. ఈ నెల 18 నుండి ప్రారంభమవుతున్న పదవ తరగతి వార్షిక పరీక్షలు దృష్ట్యా విద్యార్థులందరూ విజయవంతంగా పరీక్షలు పూర్తి చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ( ట్రస్మా ) ఆధ్వర్యంలో నల్లగొండ లోని పానగల్లు ఛాయా సోమేశ్వరాలయంలో ఘనంగా ఆశీర్వాద పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన దశ అని, పదవ తరగతిలో విద్యార్థి సాధించిన మార్కులు ఉన్నత విద్యతోపాటు ఉద్యోగ అవకాశాల్లో కూడా ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని, అన్ని పరీక్షలకు అరగంట ముందు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. ప్రశ్నాపత్రమును ఒకటికి రెండుసార్లు విద్యార్థులు చదవాలని, అక్షర దోషాలు లేకుండా చేతిరాత చక్కగా ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు హాల్ టికెట్లను అందించారు. ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జి వి రావు, ట్రస్మా రాష్ట్ర నాయకులు గంట్ల అనంతరెడ్డి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, ట్రస్మా జిల్లా కోశాధికారి మట్ట చెన్నయ్య గౌడ్, ఎండి అజీజ్, గొట్టిపర్తి చంద్రశేఖర్, పాముల అశోక్, హాలియా శ్రీనివాస్, అరోరా వెంకట్ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజానికి నష్టం కలిగించే కేసుల పరిష్కారం అసమంజసం



**ప్రజాపక్షం / మిర్యాలగూడ:** సమాజానికి నష్టం కలిగించే కేసుల పరిష్కారం అసమాంజసమని మిర్యాలగూడ 5వ అదనపు జిల్లా జడ్జి జి.వేణు అన్నారు. శనివారం స్థానిక కోర్టు సముదాయంలో జాతీయ లోక్ అదాలత్‌ను ప్రారంభించి ఆయన మాట్లాడారు. హత్యలు, అత్యాచారాలు తదితర ఘోర నేరాల్లో రాజీ అనేది అసమంజసం కాదని ఆయన అన్నారు. తీవ్రత లేఇన కేసులు పరిష్కరించుకోని సుఖసంతోషాలతో జీవించాలన్నారు. గ్రామ స్థాయిలో సమస్యలు పరిష్కరించుకోవాలని, పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టు తిరిగి ఆర్థికంగా, మానసికంగా నష్టపోవద్దని సూచించారు. పెండింగ్ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. ఆయా కోర్టుల్లో ఎడి జె.వేణు, సీనియర్ సివిల్ జడ్జి సుజయ్, ప్రధమ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సుమబాల, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి అపూర్వరవళి సుమారు 625 సివిల్, క్రిమినల్, పీఎల్పీ, ఎంవీయాక్ట్ తదితర కేసులను పరిష్కరించారు. అదాలత్‌కు హాజరైన ప్రజలకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ వారు భోజనం అందించారు. అదాలత్‌లో డీఎస్పీ రాజశేఖర్‌రాజు, సీఐలు వీరబాబు, నాగార్జున, బార్ కార్యదర్శి వాకిటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కొంక వెంకన్న, అదాలత్ సభ్యులు అంజయ్య, కుమార్‌రెడ్డి, ప్రభాకర్, జ్యోతి, భవాని, మల్లేష్‌లు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి డిపో అసిస్టెంట్ మేనేజర్ బదిలీ

**ప్రజాపక్షం/కోదాడ:** ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న బి. సైదులు సూర్యాపేట డిపోకు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న సైదులు డిపో మేనేజర్ శ్రీహర్ష అధ్యక్షతన ఘనంగా వీడ్కోలు నిర్వహించారు.ఈ సందర్భంగా సైదులు డిపో అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. కాగా సూర్యాపేట నుండి బదిలీపై అసిస్టెంట్ మేనేజర్‌గా నాగశ్రీకి ఉద్యోగులు ఘనంగా స్వాగతం పలికారు.

# నేత్ర పర్వంగా పద్మావతి వెంకటేశ్వర స్వామి కల్యాణం

### విశిష్ట అతిథిగా ప్రముఖ సినీ నటి, వ్యాఖ్యాత సుమ హాజరు



**ప్రజాపక్షం / భూదాన్ పోచంపల్లి:** మండల పరిధి లోని కనుముకుల గ్రామంలో ఉన్న శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి 21వ వార్షిక బ్రహ్మోత్సవా లలో భాగంగా శనివారం శ్రీ శ్రీ పద్మావతి సమేత వెంక టేశ్వర స్వామి కళ్యాణం కార్యక్రమాన్ని నేత్రపర్వంగా శాస్త్రోక్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ప్రముఖ సినీ నటి వ్యాఖ్యాత సుమ రాజీవ్ కనకాల హాజరయ్యి కళ్యా ణాన్ని తిలకించి ప్రత్యేక పూజలు చేసి స్వామి అమ్మవా ర్లను దర్శించుకున్నారు. నూతనంగా నిర్మించిన పుష్కరి ణీ లోని గంగా జలానికి పూజలు చేసి ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీ సూక్త హోవాహనం హోమం పూర్ణాహుతి వంటి కైంకర్యాలను చేశారు.కళ్యాణాన్ని తిలకించేందుకు పొరుగు గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామినీ దర్శిం చుకున్నారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యాంకర్ సుమ మాట్లాడుతూ ఇంత పెద్ద సువిశాల ప్రశాంత వాతావరణంలో సొంత నిధులు వెచ్చించి సొంత నిర్వ హణలో ఇంత పెద్ద దేవాలయం నిర్మించి లోక కళ్యాణా ర్థమై ప్రతిఏటా పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించడమే కాక మాసాలా వారీగా వచ్చే అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించి భక్తిని చాటుకుం టున్న కోట మల్లారెడ్డి పుష్పల తల కృషిని కొనియాడి సంతోషం వ్యక్తం చేశారు. రాత్రి తాళ మేల మృదంగం వాయిద్యాలతో కళాకారుల నృత్యాల నడుమ రథోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కర్త శాశ్వత నిర్వహ కులు జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి,గొట్టం వెంకట్ రామ్ రెడ్డి, బాంధవి రెడ్డి, సామల మల్లారెడ్డి పద్మ, కోట రామచంద్రా రెడ్డి అలివేల, ఆలయ పూజా రులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ సహకారంతో సిసి రోడ్డు నిర్మాణం



**ప్రజాపక్షం / తుర్కపల్లి:** మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో నల్ల పోచమ్మ గుడివద్ద ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో, ఎన్ఆర్ఈజిఎస్ నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు వంగ నారంరెడ్డి, మాజీ సర్పంచ్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సముద్రల వెంకటేష్, మాజీ వార్డ్ మెంబెర్ బోయిని కొండల్, మాధాపురం శంకరయ్య, చాడ కరుణాకర్ రెడ్డి, వంగ రవీందర్ రెడ్డి, ఐనలా భాస్కర్ రెడ్డి, జల్తారు లక్ష్మ ణ్, వంగ కర్ణాకర్ రెడ్డి, కుకుటపు దక్షణ మూర్తి, నిశాంత్, నల్ల కిష్టయ్య, చెన్నకిష్టయ్య, భూషి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సర్టిఫికెట్ ఫైల్స్ బహూకరణ

**ప్రజాపక్షం / ఆత్మకూర్(ఎం):** మండలంలోని జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల కూరెళ్లలో ప్రధానోపాధ్యాయులు కసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్స్ భద్రపరు చుకునే ఫైల్స్‌ని దాతలు అయిన తాజా మాజీ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, తాజా మాజీ ఎస్ఎంసి చైర్మన్ ఎరుకల స్వామి గౌడ్ అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో కూరెళ్ళ పాఠశాలను ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన కూరెళ్ళ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు రూ.25000, రూ.15000 బహుమతిగా అందజేస్తామ న్నారు. ఉపాద్యాయులు కడారి సతీష్, యస్.అనిత, యస్. బాబు, ఏ.వెంకటేశ్వర్లు, జి.వెంకన్న, డి.సునీత, జి. సైదు లు, నాతి మల్లేశం, శ్రీకాంత్, ఫకీర్, జకీర్ పాల్గొన్నారు. సర్టిఫికేట్ ఫైల్స్ దాతలైన ఉప్పలయ్య యాదవ్, స్వామిగౌ డ్‌కు హెచ్ఎం ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం / భువనగిరి రూరల్:** భువనగిరి పట్టణంలో అర్బన్ కాలనీ 1వ వార్డ్‌కు చెందిన కాలనీ పెద్ద మనిషి బందెల రెడ్డి అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. ఈ మేరకు పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా రూ.10,000 ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులు వారి భార్య సుశీలకి మాజీ కౌన్సిలర్, జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ పోలిశెట్టి అనిల్ కుమార్ అందజేశారు. భవిష్యత్ వారి కుటుంబ సభ్యు లుకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో అభినేయ, మల్లేష్, పద్మ రావు, శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన



**ప్రజాపక్షం / భువనగిరి రూరల్:** భువనగిరి నియోజకవ ర్గంలోని గ్రామాల అభివృద్ధి సంక్షేమానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకరిస్తు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నా డని మన్నెవారు పంపు గ్రామ మాజీ సర్పంచ్ గుండ్ల నర్సిరెడ్డి అన్నారు. శనివారం మండలం లోని మన్నెవారు పంపు గ్రామ ములో ఎమ్మెల్యే నిధులు రూ.10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పను లను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో పేరుకుపోయిన ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ముందంజలో ఉంటాడని తెలిపారు. గ్రామాల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే కుంభం నియోజకవర్గ అభివృద్ధి నీ ముందంజలో ఉంచేందుకు నిరంతరం కృషి చేస్తున్నాడని తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ బోయిని పాండు, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండ్ల రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల సహాయ కార్యదర్శి గంగా దేవి రవి, గ్రామస్తులు మెడబోయిన అండమ్మ, మధు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ప్రణాళికతో మునిసిపాలిటీ అభివృద్ధికి చర్యలు

### వెన్ రెడ్డి రాజు, మున్సిపల్ చైర్మన్




**ప్రజాపక్షం / చౌటుప్పల్:** చౌటుప్పల్ మున్సిపాలి టీని సమగ్ర ప్రణాళికతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి చేస్తామని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు తెలి పారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం విలేక రుల మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృ ద్ధికి సమగ్ర ప్రణాళికలు భాగంగా పట్టణ సమగ్ర స్వరూపాన్ని, మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రజల రాకపోకలకు సౌకర్యవంతంగా ఫుట్ పాత్ ల నిర్మాణం కోసం ప్రత్యేక సర్వే కొనసాగుతుంద న్నారు. మున్సిపల్ పరిధిలోని చెరువులన్నింటిని ఆధునికరించి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతా మని పేర్కొన్నారు. వర్షాకాలంలో చౌటుప్పల్ ఊర చెరువు లోతట్టు ప్రాంత ప్రజల శాశ్వత ముంపు సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలి పారు. లకారం చెరువు నుంచి మిగులు జలాలను తంగడపల్లి చెరువులోకి మళ్లించేలా వరద కాలువ నిర్మించే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. చౌటుప్పల్ పట్టణ వ్యాప్తంగా 80 శాతం సిసి రోడ్లు నిర్మాణం చేసినట్లు చెప్పారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన చోట్ల బోర్లు వేయించడం, అద్దెకు బోర్లను తీసుకోవడం వంటి చర్యలను చేప డుతూ, టాంకర్లతో నీటి సరఫరా చేయడానికి సత్వర చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాసరెడ్డి, కొయ్యడ సైదులు గౌడ్, ఉప్పు వరమ్మ వెంకటయ్య, కాంశెట్టి శైలజ భాస్కర్, సందగళ్ళ విజయ సతీష్, పోలోజు వనజ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి కవిత అరెస్ట్‌కు నిరసనగా దిష్టి బొమ్మ దగ్ధం



**ప్రజాపక్షం / భూ-దాన్ పోచంపల్లి:** బిఆ ర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్‌కు నిరసనగా శనివారం పోచంపల్లి పట్టణ కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద బిఆర్ఎస్ పట్టణ మండల ముఖ్య నాయకులు కేంద్ర ప్రభు త్వాన్ని విమర్శిస్తూ ధర్నాకు దిగి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ప్రధానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బిజేపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ కుట్రలతో అన్యాయంగా పార్టీని అభాసుపాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు గులాబీ శ్రేణులు. ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి కౌన్సిలర్స్ సామల మల్లా రెడ్డి, కుడికాల అఖిల బల రాం, దేవరాయ కుమార్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సామ రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, రైతు సమన్వయ సంఘం అధ్యక్షుడు రావుల శేఖర్ రెడ్డి, బత్తుల శ్రీశైలం గౌడ్, నోముల మాధవరెడ్డి, అంకం యాదగిరి, జింకల యాదగిరి, నోముల ఉపేందర్ రెడ్డి, చేరాల నర్సిం హా, శ్రీకాంత్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సోషల్ మీడియా కో-కన్వీనర్‌గా గాడిపల్లి ఉదయ్‌కుమార్

**ప్రజాపక్షం / ఆత్మకూర్(ఎం):** భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా కో కన్వీనర్‌గా గాడిపల్లి ఉదయ్ కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సుమిరన్ కొమ్మిరాజు ఆదేశాల మేరకు భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ దండు శ్రీనివాస్ నియా మక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మా ట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన బాధ్యతను అప్పగించి నందుకు కేంద్ర మంత్రివర్యులు, రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డికి, పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌కి, రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు పడాల శ్రీనివాస్‌కి, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ సుమిరాన్ కొమ్మిరాజుకి, పార్లమెంట్ కన్వీనర్ దండు శ్రీనివాస్‌కి, జిల్లా నా యకులు తడిసిన మల్లారెడ్డికి, సహకరించిన రాష్ట్ర, జిల్లా, నియోజ కవర్గ, మండల నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రీమియం లీగ్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**ప్రజాపక్షం/చౌటుప్పల్:** చౌటుప్పల్ మునిసిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో డాక్టర్ ముస్కు మధుసూదన్ రెడ్డి స్టేడి యంలో నిర్వహిస్తున్న చౌటుప్పల్ ప్రీమియం లీగ్ టోర్నమెంటు శనివారం ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌ను చౌటుప్పల్ మున్సి పల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రారంభించగా, చౌటుప్పల్ ఎంపీపీ తాడూరు వెంకట్ రెడ్డి, జడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి టాస్ వేసి క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందించుతాయని అన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉబ్బు వెంకటయ్య, చింతల సాయిలు, మండల అధ్యక్షులు బోయ దేవేందర్,మాజీ ఎంపిటిసి కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బొబ్బిల్ల మురళి, అచ్చయ్య,చామకూర యాదయ్య, పందుల రాజేష్, ఇప్ప వెంక టేష్,బత్తుల లింగస్వామి, అబ్దుల్ సమ్మద్ పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి కవిత అరెస్టు ముమ్మాటికీ రాజకీయ కుట్రే

**ప్రజాపక్షం / ఆలేరు :** టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎయిర్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేయడం ముమ్మాటికి రాజకీయ కుట్రలో భాగమేనని టిఆర్ఎస్ ఆలేరు మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, టౌన్ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ మున్సిపల్ చైర్మన్ శంకరయ్య ఆరోపించారు. శనివారం ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో బస్టాండ్ సమీపంలో ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా రాస్తారోకో నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ సుప్రీంకోర్టులో కేసు విచారణలో ఉండగా ఒక మహిళ హక్కులను కాలరాశి రాత్రిపూట అరెస్టు చేయడం కేంద్రం లోని బిజెపి చేసే రాజకీయాలకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎంపీ ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. సెక్రటరీ జనరల్ రచ్చ రామనర్సయ్య, ఉపాధ్యక్షుడు శోభన్ బాబు, మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య, గ్రామశాఖ అధ్యక్షులు జంగస్వామి, బండ మహేందర్, సుంచు మహేందర్, మాజీ సర్పంచ్ పండరి శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుండే సంపత్, నాయకులు కందుల రామన్, అరుణ, ఆనంద్, కుతాడి అంజన్, హేమెంధర్, బీజాన బాలరాజు, జింకల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**ప్రజాపక్షం / ఆలేరు :** ఆలేరు మండలం కొల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు గ్రామ కారోబార్ గదపాక రమేష్ పరీక్ష ప్యాడ్‌లను శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిపికి పరామర్శ



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండల మాజీ ఎంపీపీ కాస గాళ్ల అనసూయ భర్త యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్ వారి నివాసంలో కలిసి మనోధైర్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతరం నిఘా



**ప్రజాపక్షం / కోదాడ:** జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ నిరంతరం నిఘా నిర్వహిస్తుందని గ్రామీణ సిఐ రజితరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొమరబండల పోలీసు బలగాల కవాతు నిర్వహించి మాట్లాడారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీస్ కవాతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో అల్లర్లు సృష్టించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలు, అనుమతి లేని వ్యాపారాలు నిర్వహిస్తే జైలుశిక్ష తప్పదన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం పట్టణ శివారులో ముమ్మర వాహనాల తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ అనిల్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంఎల్ఎ



**ప్రజాపక్షం / రామన్నపేట:** మండలంలోని జనంపెల్లి గ్రామానికి చెందిన పోషబోయిన లింగయ్య కుమారుడు మహేష్ వివాహం చిట్యాల పట్టణ కేంద్రంలో బీఎన్.రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా మండలంలోని జనంపెల్లి గ్రామానికి చెందిన వంగాల యాదయ్య యాదమ్మ కుమారుడు బాబు వివాహం పట్టణ కేంద్రంలోని జేపీ ఫంక్షన్‌హాల్‌లో జరగగా చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతిబలరాం, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, ఎంపీటీసీ వేమవరం సుధీర్‌బాబు, నాయకులు కంభంపాటి శ్రీనివాస్, బొక్క మాధవరెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**ప్రజాపక్షం / గరిడేపల్లి:** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన ఘటన శనివారం మండలంలోని మర్రికుంట గ్రామం వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మఠంపల్లి మండలం భీల్యానాయక్ తండాకు చెందిన ధరావత్ నవీన్ అనే యువకుడు తన బైక్‌పై గరిడేపల్లి నుండి సూర్యాపేటకు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది ప్రమాదంలో నవీన్ అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు అభినందనీయం



**ప్రజాపక్షం / నేరేడుచర్ల:** రాష్ట్ర ప్రభుత్వం కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తీసుకున్న నిర్ణయం అభినందనీయమని రావులపల్లి ప్రసాద్, సుంకర క్రాంతికుమార్‌లు అన్నారు. శనివారం పట్టణంలో కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో కమ్మ బంధువుల సమావేశంలో వారు మాట్లాడారు. కమ్మ కులంలో ఆర్థికంగా పేదవారు ఎంతో మంది ఉన్నారన్నారు. ఈ సందర్భగా సిఎం రేవంత్‌రెడ్డికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నాగండ్ల శ్రీధర్, కుంకు శ్రీనివాస్, అల్లు నాగభూషణం, యారవ సురేష్, చిట్టిబాబు,రవి, అరబండ కిరణ్, సుంకర ప్రదీప్తి, నారాయణ, నాగండ్ల వెంకటేశ్వర్‌రావు,తిరుపతమ్మ,సుబ్బారావు,పూర్ణ,శ్రీకాంత్,కుంకు మోహన్‌రావు, రావులపల్లి రోశయ్య, అల్లు శేఖర్,మాల్యాద్రి, నాగవేణి,భారతి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్‌లు



**ప్రజాపక్షం / కొండమల్లేపల్లి:** మండల కేంద్రంలోని పాల శీతలీకరణ కేంద్రంలో శనివారం మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు, కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మాజీ సిఎల్పి నేత కుందూరు జానారెడ్డి సమక్షంలో మండల పరిధిలోని కొంత మంది మాజీ సర్పంచ్‌లు, మాజీ వార్డు సభ్యులు సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. జానారెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ సీట్లు సాధిస్తుందని అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ ఐక్యతతో ముందుకు పోవాలని అన్నారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్‌లు లలిత భీం సింగ్, మైనంపాటి వెంకటరెడ్డి, ఎదుళ్ల కళమ్మ దామోదర్‌రెడ్డి, అనిత రాములునాయక్, అరుణ శక్యనాయక్, కెకా బద్దునాయక్ ఉన్నారు. దేవరకొండ ఎంఎల్ఎ నేనావత్ బాలునాయక్, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎంపిపి దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, లింగారెడ్డి, టిపిసిసి సభ్యుడు డా. వేణుధర్‌రెడ్డి, పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఎంఎ. సిరాజ్‌ఖాన్, మండల అధ్యక్షుడు వేమన్‌రెడ్డి, మండల నాయకుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్,లక్కీదాస్, జగన్‌నాయక్, రవినాయక్, లాలునాయక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గెలవడానికే బిఆరెస్, బీజేపీ దొంగ నాటకాలు

**ప్రజాపక్షం / తుర్కపల్లి:** ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక కల్వకుంట్ల కవిత అరెస్టును సాకుగా చూపించి ఇటు బిఆర్ ఎస్,అటు బీజేపీ ఎంపీ ఎలక్షన్లో ఉనికి కాపాడుకోవడానికి దొంగ నాటకాలు ఆడుతున్నయాని, వీళ్ళు ఎన్ని దొంగ నాటకాలు ఆడిన తెలంగాణ ప్రజలు జరగబోయే ఎంపి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకే పట్టం కడతారని తెలిపారు.కల్వకుంట్ల కవిత తన తండ్రి కేసిఆర్ అధికారానికి అడ్డం పెట్టుకొని వందల కోట్లు దోచుకుంది దేశంలోనే అతిపెద్ద స్కాం అయినా డిల్లీ లిక్కర్ స్కామ్ లో వందల కోట్లు దోచుకుని కేసులో అరెస్టై తెలంగాణ ప్రజలకు చీడపురుగుల మారిందని విమర్శించారు.కవితను అరెస్ట్ చేసింది ఢిల్లీ పోలీసులైతే తెలంగాణలో ధర్నాలు చేసి ప్రజల్ని ఇబ్బంది పెట్టడం ఎందుకని మండిపడ్డారు. డీసిసి ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, డీసీసీ ఎక్జిక్యూటివ్ మెంబర్ దొం కెన వెంకటేశ్,సీనియర్ నాయకులు బిచ్చు నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ బానోత్ వినోద్ నాయక్, బూత్ ఎనరొలర్ విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సమయ పాలనలో మద్యం షాపులు నిర్వహించాలి

**ప్రజాపక్షం / మునుగోడు:** ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమయపాలన పాటించి మద్యం షాపులు నిర్వహించాలని చండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య మండల మద్యం దుకాణ యజమానులకు సూచించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో స్థానిక ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లతో కలిసి మద్యం దుకాణ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో గల గ్రామాలలో మద్యం షాపులు నిర్వహించరాదని, నిర్వహించినట్లయితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాలలో బెల్టుషాపులను నిర్వహించబోమని స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, అఖిల పక్ష కమిటీల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించి బెల్టుషాపులను స్వచ్చందంగా బంద్ చేయించారని గుర్తు చేశారు. గ్రామాలలో మద్యానికి బానిసలై అసాంఘిక కార్యకలాపాలు, ఘర్షణలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో బెల్టు షాపులను బంద్ చేయిస్తున్నామని తెలిపారు. మద్యం షాపుల యజమానులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## కవిత అరెస్టుకు నిరసనగా మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

**ప్రజాపక్షం/నల్లగొండ:** ఎన్నికల నోటిఫికేషన్ సమయంలో తెలంగాణ ఆడబిడ్డను కావాలనే బిజెపి ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తుందని మాజీ ఎమ్ ఎల్ఏ కంచర్ల భూపాల్ రెడ్డి మండిపడ్డారు. కవిత అరెస్టును నిరసిస్తూ నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈడీ అధికారులు ఎన్నిసార్లు పిలిచినా కూడా విచారణకు సహకరించిన కవితను అరెస్టు చేయమని చెప్పి ఎలా అరెస్టు చేశారని ప్రశ్నించారు. ఈడీ అధికారులకు దమ్ముంటే కార్పొరేట్ సంస్థల అధిపతి అయిన ఆదానికి శ్రీలంకలో దాదాపు ఐదారు వేల కోట్ల కాంట్రాక్టు ఇప్పించినందుకు ప్రధాని మోడీని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ పార్టీలైన బిజెపి కాంగ్రెస్ కుమ్మక్కై కవితను అరెస్టు చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో బిజెపి ఎన్ని కుట్రలు కుతంత్రాలకు పాల్పడినా పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కనగల్ ఎంపీపీ కరీం పాషా, రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, కటకం సత్య య్య గౌడ్, మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి , మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, కౌన్సిలర్లు యామ దయాకర్, గణేష్, పిఏసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, వంగాల సహదేవరెడ్డి, జ మాల్ ఖాద్రి, పల్లె రంజిత్, పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, బకరం వెంకన్న, సందినేని జనార్ధన్ రావు, మెరుగు గోపి, కొండ స్వరూపలు పాల్గొన్నారు

## యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ పట్టణంలోని సెంట్‌మేరి హైస్కూల్‌లో ఏడవ తరగతి చదువుతున్న కదారి ఆకాష్ అనే విద్యార్థి గతంలో పాఠశాలలో గోడపై నుండి కిందపడి ఎడమ చేతు విరగడంతో గత 30 రోజులుగా పాఠశాలకు రాలేదు. ఆవిషయం పాఠశాల యాజమాన్యానికి తెలిసినా శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో తెలుగు సబ్జెక్ట్ ఉపాధ్యాయులు కొండల్ విద్యార్థి ఆకాష్ కుడి తొడను పదే పదే గిచ్చడంతో ఆ నొప్పి వల్ల ఆకాష్ అరుస్తూ చేతిపైకి లేపే సమయంలో పక్కనున్న ప్యాడ్ తగలడంతో విరిగిన చేయి మరల విరగడం జరిగింది. ఇట్టి విషయాన్ని పాఠశాల యాజమాన్యం కప్పిపుచ్చే విధంగా విషయం బయటకు చెప్పొద్దంటూ భయపెట్టడం జరిగిదని ఆకాష్ తల్లితండ్రులకు విషయం తెలియడంతో పాఠశాల యాజమాన్యంపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయగా శనివారం విద్యార్థి తల్లి తండ్రులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళగా పాఠశాల ప్రిన్సిపాల్ నక్షత్రమ్మ విద్యార్థి తల్లితండ్రులను హేలన చేస్తూ ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకోపో అని మాట్లాడగా ఏబివిపి నాయకులు పాఠశాల వద్ద విద్యార్థికి న్యాయం చేయాలని ఆందోళన చేయగా సిఐ నర్సింహులు సముదాయించి పంపినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నగర కార్యదర్శి లింగాల రాకేష్, గోపిచంద్, శ్రీకాంత్, తుల సిరాం, కార్తీక్, భరత్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ దేవాలయంలో ఘనంగా గాయత్రీ యజ్ఞం-అన్నదానం

**ప్రజాపక్షం / చండూరు:** చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న మార్కండేయ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ ప్రాంగణంలో శనివారం రోజు ఘనంగా గాయత్రి యజ్ఞంను నిర్వహించారు. కర్నాటి ఫౌండేషన్ చైర్మన్, పద్మశాలీ సంఘం రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్ కరుణశ్రీ దంపతులు యజ్ఞ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఫౌండేషన్ ద్వారా హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయ దేవాలయాల ట్రస్టు చైర్మన్ కోమటి వీరేశం, ఆలయాల కమిటీ చైర్మన్ రావిరాల నగేష్, పద్మశాలీ సంఘం గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య, ఉపాధ్యక్షుడు జూలూరు ఆంజనేయులు,పున్న దర్మేంద్ర, ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, రాపోలు వెంకటేశం, ఓంకారం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## లక్ష బహుమతి అందచేసిన గొంగిడి యువసేన



**ప్రజాపక్షం / తుర్కపల్లి:** గొంగిడి మహేందర్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి రాష్ట్ర స్థాయి గ్రేస్ బాలు క్రికెట్ కప్ ఫైనల్ లో గజ్వేల్ లెవన్ స్టార్ట్ విజయం సాధించి, రన్నర్ అప్ గా శ్రీనివాస్ పూర్ గెలుచుకుంది. మొదటి బహుమతికి లక్ష రూపాయల నగదుతో పాటు, ట్రోఫిని అందచేయగా, రెండవ బహుమతిగా 50వేలు నగదుతో ట్రోఫిని మహేందర్ రెడ్డి యువసేన అధ్యక్షులు, తుర్కపల్లి మాజీ ఎంపీటీసీ తలారి శ్రీనివాస్, బిఆరెస్ జిల్లా నాయకులు భూక్యా రవీందర్ నాయక్ అందచేశారు. మ్యాన్ అఫ్ ది సిరీస్ రాజు, మ్యాన్ అఫ్ ది మ్యాచ్ సురేష్, బెస్ట్ బోలర్ గా రమేష్ దకించుకున్నారు. గెలుపొందిన వారికి గొంగిడి మహేందర్ రెడ్డిసహకారంతో ఇట్టి బహుమతులు అందచేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ బాబు, మల్లేష్, జహంగీర్, రవి, వినోద్, నవీన్, గణేష్, ఎర్ర నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమం

**ప్రజాపక్షం / కోదాడ రూరల్:** మండలంలోని నల్లబండగూడెం, గుడిబండ, కాపుగల్లు, యర్రవరం, గణపవరం గ్రామాల్లో శనివారం పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి డాక్టర్ నాగేంద్రబాబు అన్నారు. ఏప్రిల్ 14 వరకు గాలికుంటువ్యాధి టీకాల కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. 675 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. రైతులు, పశుపోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ సురేంద్ర, పశువైద్య సిబ్బంది వెంకటేశ్వరరావు, ఖాన్, సాయి, కృష్ణ, శ్రీను, శరత్, హుస్సేన్, రవి, గోపాలమిత్ర శ్రీను, ప్రసాద్, రైతులు శ్రీనివాసచారి, సైదులు, మస్తాన్ పాల్గొన్నారు.